జయ శుభకారిణి విజయ రూపిణి

• ఊరూరా అమ్మవారికి ప్రత్యేక పూజలు


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న స్వామీజీలు

పెందుర్తి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో నవమిని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవార్ల దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిషాసురమర్దని రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు.

• చినముషిడివాడ పంచముఖ గాయత్రీమాత ఆలయంలో భారీ ఎత్తున కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు. మహిషాసురమర్దనిగా అమ్మవారు పూజలందుకున్నారు.

• సప్తగిరినగర్‌లోని అలివేలు మంగమ్మ సన్నిధిలో భారీ ఎత్తున కుంకుమ పూజలు చేశారు. ముందుగా అమ్మవారికి విశేష అభిషేకాలు జరిపారు. చందనాలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.


కరకవానిపాలెంలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

• పెందుర్తి మహాకామేశ్వరీ ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దనిగా అలంకరించి, అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు.

• ఎస్‌ఆర్ పురంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దనిగా అలంకరించి, సామూహిక కుంకుమ పూజలు జరిపారు. ముందుగా అమ్మవారికి విశేష అర్చనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

• సుజాతనగర్ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని మహిషాసురమర్దనిగా అలంకరించారు. కుంకుమ పూజలు జరిపారు. ధర్మకర్త చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేపట్టారు.

• మండలంలోని కరకవానిపాలెంలో కొలువుదీరిన దుర్గాదేవి సన్నిధిలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 2 వేల మందికి అన్నసంతర్పణ చేశారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎంపీపీ మధు పాడ నాగమణి అంజి, వైస్ ఎంపీపీ చిరికి దేముడు, సర్పంచ్‌లు గొరపల్లి శ్రీను, కొయిలాడ శ్రీను, కమిటీ ప్రతినిధులు చిరికి అవతారం, దారపురెడ్డి పోతన్న, చిరికి అప్పారావు, కరక కృష్ణంరాజు, దారపురెడ్డి సన్నిబాబు, చిరికి సూర్యనారాయణ, దారపరెడ్డి నాయుడు, పోతల కిషోర్, పోతల జగదీష్, ఎల్.అశోక్, బోకం శివకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా రాజశ్యామల

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చినముషిడివాడలోని శారదాపీఠంలో తొమ్మిదో రోజు శుక్రవారం మహిషాసురమర్దనిగా శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారు


సుజాతనగర్లో మహిషాసురమర్దనిగా..


పెందుర్తి మహాకామేశ్వరి ఆలయంలో..

భక్తులకు దర్శనమిచ్చారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీల చేతుల మీదుగా అమ్మవారికి పూజలు జరిగాయి. సాయంత్రం కుంకుమ పూజ, సువాసిని పూజల్లో మహిళలు పాల్గొన్నారు. స్వామీజీ చేతుల మీదుగా ఏకాదశ హారతులు అందించారు.

పరవాడ: ముత్యాలమ్మపాలెంలో మహాగౌరీ అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గమ్మను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి రవికుమార్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు బి.అప్పలరాజు, బొంది అచ్చిబాబు, మసేను, స్పీడ్ మసేను, నంబారు, బాబూరావు, హరీష్, సిరపరపు వాసు, అనిల్ ఉన్నారు.

• దసరా ఉత్సవాల్లో భాగంగా వాడచీపురుపల్లిలో కొలువైన దుర్గమ్మ సన్నిధిలో దాతల సహకారంతో శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. పరవాడ మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు.

సింహాచలం: నాయుడుతోటలోని వేద గాయత్రి ఆలయంలో అమ్మవారు సిద్ధిధాత్రి(చతుర్భుజ దుర్గాదేవి) అలంకారంలో దర్శనమిచ్చింది.

• అడవివరంలోని హవేళి ప్రాంగణంలో శ్రీ వరాహలక్ష్మీ నృసింహ ఫ్రెండ్స్ యూనియన్ ఏర్పాటు చేసిన దుర్గమ్మ సన్నిధిలో రాత్రి సామూహిక దీపారాధన నిర్వహించారు.

సబ్బవరం: దేవీపురం సహస్రాక్షి రాజరాజేశ్వరీదేవి పీఠంలో దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారు సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో వారాహి సహిత చండీ హోమం నిర్వహించారు. సుమారు 100 మంది సువాసినులకు కుమారి పూజ చేశారు. సాయంత్రం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

సబ్బవరం: మండలంలోని రావలమ్మపాలెం, ఆరిపాక, సబ్బవరం గ్రామాల్లో పలు మండపాల వద్ద అమ్మవారి


సిద్ధిధాత్రి అలంకరణలో వేద గాయత్రి


ఎస్ఆర్ పురం అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పంచకర్ల


దుర్గమ్మను దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నేత గండి రవికుమార్


అన్నసమారాధనలో ప్రసాదాన్ని తీసుకుంటున్న మాజీ ఎంపీపీ అప్పలనాయుడు


రావలమ్మపాలెంలో.. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు తదితరులు

సన్నిధిలో భారీ అన్నసమారాధనలు జరిపారు. రావలమ్మపాలెంలో అమ్మవారిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమారాధనను ప్రారంభించారు.

వెంకన్నకు పంచామృతాభిషేకం



పెందుర్తి: స్థానిక వేంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మహర్షి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాతసేవ అనంతరం విశేష పంచామృతాభిషేకం జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

సబ్బవరం తహసీల్దార్‌గా చిన్నికృష్ణ

సబ్బవరం: మండల తహసీల్దార్‌గా బి.చిన్నికృష్ణను నియమిస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్‌లో ఏవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అతన్ని అనకాపల్లి జిల్లాకు కేటాయించడంతో సబ్బవరం తహసీల్దార్ స్థానానికి నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. గతంలో పనిచేసిన బి.సత్యనారాయణ పదవీ విరమణ చేశారు. ఎన్నికల బదిలీల్లో వచ్చిన చలమయ్య అనారోగ్యంతో మరణించారు. రెగ్యులర్ బదిలీల్లో రవికుమార్‌ను నియమించారు. ఇక్కడి ఎమ్మెల్యే పంచకర్ల వేరే అధికారి పేరు సూచించారు. దీంతో రవికుమార్ విధుల్లో చేరకుండానే మరో చోటుకు బదిలీ కోరారు. ఇప్పుడు చిన్నికృష్ణ చేరతారో.. లేదో చూడాలి.

19 మద్యం షాపులు.. 327 దరఖాస్తులు

• 14న అనకాపల్లిలో లాటరీ
• ఎక్సైజ్ సీఐ అనిల్‌కుమార్



సబ్బవరం: సబ్బవరం సర్కిల్ పరిధిలోని సబ్బవరం, పరవాడ మండలాల్లో మద్యం షాపుల ఏర్పాటుకు 327 దరఖాస్తులు వచ్చినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ డి.అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సబ్బవరంలోని 8 మద్యం షాపులకు 226, పరవాడలోని 11 షాపులకు 101 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో రాత్రి 7 గంటల లోపు దరఖాస్తు చేసుకున్నవారినే పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడించారు. 14న ఉదయం 8 గంటలకు అనకాపల్లి పట్టణం గవరపాలెంలోని సత్యాస్ లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.సుధీర్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహిస్తామన్నారు. షాపుల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఆరోజు ఉదయం 8 గంటల్లోపే అక్కడికి చేరుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్ఐ వీవీ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు పరామర్శ


వనం అచ్చెన్నాయుడును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్

సబ్బవరం: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని బాటజంగాలపాలెం పంచాయతీ మర్రిపాలేనికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వనం అచ్చెన్నాయుడుని, నారపాడులో పార్టీ నాయకుడు అనకాపల్లి రామారావు సతీమణిని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెప్పి, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కొటాన రాము, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్‌రాజ్, మాజీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, రామచంద్రరావు, పార్టీ సీనియర్ నాయకులు మామిడి కొండాజీ, సేనాపతి దుర్గ అప్పారావు, చిరికి దేముడు, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

మందుబాబులకు దసరా కష్టాలు


పెందుర్తిలోని మద్యం దుకాణం

పెందుర్తి: దసరా వచ్చిందంటే మందుబాబులకు పండగే. కానీ ఈ ఏడాది వారికి కావాల్సిన కిక్ లేదనిపిస్తోంది. దసరా వేళ మద్యం ప్రియులకు కావాల్సిన బ్రాండ్‌లు కరవయ్యాయి. మద్యం విక్రయాలు పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు నూతన మద్యం పాలసీపై కసరత్తు జరుగుతున్న తరుణంలో.. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యం పూర్తిగా నిండుకుంది. ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న బార్‌లలో అన్ని రకాల బ్రాండ్‌ల మద్యం లభిస్తున్నా.. ధరలు దారుణంగా ఉన్నాయి. సందట్లో సడేమియాలా బార్‌ల యజమానులు మందుబాబులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న డిస్టలరీల నుంచే ప్రైవేట్ బార్‌లకు మద్యం సరఫరా అవుతుండగా.. ప్రభుత్వ మద్యం దుకాణాలకు ఎందుకు మద్యం కొరత నెలకొందో.. అర్థం కాక మందుబాబులు తల గోక్కుంటున్నారు.





















